సియారాం గ్రానైట్ కంపెనీలో యువకుడు మృతి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి / కోట బొమ్మాళి : కోటబొమ్మాళి మండలం పెద్దబమ్మిడి వద్ద ఉన్న సియారాం గ్రానైట్ కంపెనీలో పనిచేస్తున్న కాశీరాయ్ (34) మృతి చెందారు. ఆ గ్రానైట్ కంపెనీలో పనిచేస్తూ రెండు రోజులు క్రితం నుంచి అదృశ్యమయ్యారని కోటబమ్మాళి పోలీసులు తెలిపారు. ఆదివారం మృతదేహాన్ని సియారామ్ గ్రానైట్ కంపెనీలో ఉన్న వాటర్ రీసైక్లింగ్ బావిలో కనుగొన్నట్లు తెలిపారు. అస్సాం రాష్ట్రం బొంగయ్యగాం జిల్లా, గురునానక్ గ్రామానికి చెందిన ఈ యువకుడు గతంలో వేరే గ్రానైట్ కంపెనీలో పనిచేసి, సియారామ్ గ్రానైట్ కంపెనీలో ఇటీవల పనిలో చేరారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైటర్ విశ్వేశ్వరరావు ఆదివారం తెలిపారు.

పగలు పోట్లాట... రాత్రులు క్రికెట్ ఆటలు...!

- 'కిల్లి' తీరు పై వైసిపి అధిష్టానానికి ఫిర్యాదు
- దావత్లపై తాడేపల్లి కేంద్ర కమిటీ దృష్టి..

విశాలాంధ్ర - ఆమదాలవలస : రాజకీయ పార్టీ నాయకులు వారి ప్రాబల్యం కోసం ఎదుటివారిని ఒక్కో సందర్భంలో కించపరుస్తూ ఇంకో సందర్భంలో హక్కును చేర్చుకుంటూ దిగు వ స్థాయి కార్యకర్తలకు ఆశ్చర్యానికి గురి చేస్తుంటారు. పగలు ప్రతి కార కాంక్షతో రగిలి పోయిన ఉపన్యాసాలు దంచి కొడుతుంటారు. ఉపన్యా సాలు విన్న అభిమానులు మా నాయకుడు అంటూ కాలర్ ఎగరేస్తారు. పగలు పోట్లాడుకునే నా యకులు రాత్రి వేళల్లో ఉమ్మడిగా ఆటలు దావ తులు నిర్వహించుకుంటూ వాటిని స్టేటస్ లో ఉంచు కుంటున్నారు. దీంతో ఫోటోలు వీడియో లు చూసిన అభిమానులు పెద్దలు తీర్చుకుంటు న్నారు. ఇటీవల ప్రముఖులు నిర్మించిన రిసార్ట్ ప్రారంభంలో అన్ని పార్టీల నాయకులు అక్కడకు చేరుకుని క్రికెట్ తో పాటు వివిధ ఆటలు ఆడారు.

ఇసుకే వీరిని కలిపింది... వంశధార నదిలో ఇసుక తరలించడంలో అన్ని వర్గాల వారికి భాగస్వామ్యం ఉన్నట్లు ప్రచారం ముందే. ఇందులో భాగంగానే అధికార ప్రతిపక్ష నాయకులను కలిసిమెలిసి తిరిగే విధంగా ఇసు కలో వచ్చే భాగస్వామి వీరిని భాగస్వాములు చేసిందని వార్తలు వినిపిస్తున్నాయి. కత్తులు దూసుకునే శత్రుత్వంలో కూడా ఇసుక ఎంత చక్కగా కలిపిందో వీరిని. రాయన్నది ఒకనాటికి రత్నమోహన్లే అన్న మహానుభావుని మాటలు ప్రస్తుతం ఈ రూపంలో కనిపిస్తున్నాయి. పార్టీలు పరంగా వేరువేరు దారులు ఉన్నప్పటికీ ఆర్థిక లావాదేవీల్లో మాత్రం అందరిదీ ఒకటే మంత్రం అనే వాదన ఉంది. గత వైసిపి ప్రభుత్వం లో కూడా ఇరు వర్గాల వారు భాగస్వామ్యంతోనే పనులు చేశారని విమర్శలు లేకపోలేదు. పార్టీల పరంగా బహిరంగ విమర్శలు చేసుకున్న వీరు వ్యాపార పరంగా ఒకటవుతున్నారనేది కార్యక ర్తలు బలంగా నమ్ముతున్నారు. ఈ వ్యాపార లావాదేవీల్లో భాగంగానే అభివృద్ధి పేరిట మండల తీర్మానాన్ని

కూడా అధికార పార్టీ కనుసైగలలో చేసినట్లు తెలిసింది. దీంతో వీరి బంధం మరింత బలపడింది. వర్గాలుగా విడిపోయి ఎవరి బలం ఎంత అనేది బేరేజ్ వేసుకుని కార్యకలాపాల కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. నేతల తీరుతో కార్యకర్తలు బీజార వుతున్నారు. ఇప్పటికే ఓవక్క వారంతా ఒక్కటే అన్న వాదన జోరుగా వినిపిస్తున్న తరుణంలో ఇటువంటి రాజకీయ క్రీడలు ఆ వాదనకు మరింత ఊతమిస్తున్నాయి. సాంకేతిక విజ్ఞానం విస్తరించిన తరుణంలో ఇటువంటి కార్యకలాపాలు ఎక్కడ జరిగిన ఇట్టే ప్రజల్లోకి వెళ్లిపోతాయని నేతల గ్రహించాల్సి ఉంది. ఈ వీడియోలు, ఫోటోలు వైరల్ కావడంతో స్థానిక వైసీపీ నాయకులు ఎంపీపీ ప్రతినిధి కిల్లి వెంకట సత్యనారాయణ వైఖరి పై ఫిర్యాదు చేశారు. వీ డియోలు పరిశీలించిన వైసిపి తాడేపల్లి కేంద్ర కార్యాలయం స్థానిక నాయకులు వ్యవహార శైలిపై దృష్టి సారించింది. ఇప్పటికే ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాసరావు పై సస్పెన్షన్ వేటి విధించారు. జగ న్మోహన్ రెడ్డికి అత్యంత ప్రీతిపాత్రుడైన దువ్వా డనే సస్పెండ్ చేయడంతో మిగిలిన వారు ఎంత అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వీడియోలు వైర ల్ కావడంతో స్థానిక వైసిపి నాయకుడు ఆందోళన చెందుతున్నట్లు తెలిసింది. ఏది ఏమైనాప్పటికీ కేంద్ర కార్యాలయం పరిశీలనలో నిజాలు నిగ్గు తేలితే ఇటువంటి వారిపై వేటు తప్పదన్న వాదన వినిపిస్తుంది.

చింతామణి అమ్మవారి సంబరం

విశాలాంధ్ర - కవిటీ : ఉద్దానం ఇలవేల్పు కవిటిలో వెలసిన శ్రీ చింతామణి అమ్మవారి సంబరంను ఆదివారం బెజ్జి పుట్టుగ గ్రామానికి చెందిన మజ్జి జగన్నాయకులు, నీలవేణి కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు.అమ్మవారి ప్రతిరూపమైన గజముద్దలను మేళతాళాలు, కాళీకా నృత్యాలతో గ్రామంలో ఊరేగించి అనంతరం గుడి వద్దకు చేరుకుని మొక్కులు తీర్చుకున్నారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

పేదలకు చీరలు పంపిణీ

విశాలాంధ్ర - మందస : పేద ప్రజలను ఆదుకోవడమే లైన్స్ క్లబ్ ముఖ్య ఉద్దేశమని హరిపురం లయన్స్ క్లబ్ కోస్టల్ అధ్యక్షులు బైరెశెట్టి గున్నయ్య అన్నారు. ఆదివారం మండలం హరిపురం హరిజన వీధిలో లైన్స్ క్లబ్ కోస్టల్ ఆధ్వర్యంలో పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది సేవా కార్యక్రమాలు చేపట్టి పేదలకు సభ్యుల సహకారంతో ఆదుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి వై.ఎస్.ఎన్ మూర్తి, కోశాధికారి మండెల్లి లక్ష్మణ రావు. కొర్ల కన్నారావు, జన్ని రాము, బాలకృష్ణ, రట్టి పాపారావు, కొంచాడ హేమ శేఖర్, పుల్లా వాసు తదితరులు పాల్గొన్నారు.

ఒకటో ప్లాట్‌ఫాంపై రైలు నిలుపుదల చేయండి

విశాలాంధ్ర - జలుమూరు : మండలం తిలారు రైల్వే స్టేషన్‌లో ఒకటో నెంబర్ ప్లాట్ఫారంపై రైలు నిలుపుదల చేయాలని పలు ప్రాంతానికి చెందిన ప్రయా ణికులు కోరుతున్నారు. సికింద్రాబాద్ విశాఖ పట్నం నుండి వచ్చే ప్రతి రైలు రెండో ఫ్లాట్ ఫారంపై నిలుపుదల చేస్తున్నందున అనేక ఇబ్బందులు పడు తున్నట్లు ప్రయాణికులు ఆందోళన చెందు తున్నారు. రెండో ప్లాట్ఫారం నుండి బయటకు రావాలంటే నరకం చూస్తున్నామని వృద్ధులు గర్భిణీలు చంటి పిల్లలు ఉన్నవారు పడుతున్న బాధలు వర్ణనాతీతం అని పలు ప్రాంత ప్రయాణికులు ఆందోళన చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇదే పరిస్థితి ఇక్కడ ఏర్పడడం వలన అనేక పర్యాయములు పార్లమెంట్ సభ్యులు ప్రస్తుత కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కు కూడా తెలియజేసినట్లు ప్రయాణికులు తెలిపారు. ఒకటో నెంబర్ ప్లాట్ఫారంపై గంటల తరబడి గూడ్స్ రైలు ఆపుతున్నందున ప్రయాణికుల ఆందోళన చెందుతున్నారు. పాలకులు అధికారులు పరిశీలించి ఒకటో నెంబర్ ప్లాట్ఫారంపై రైలు నిలుపుదల చేసి ప్రయాణికుల సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ఏర్పాటు

విశాలాంధ్ర - టెక్కలి : మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో ఈనెల 28 నుండి జూన్ 6వ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు శాఖా గ్రంథాలయ అధికారిని బి. రూపవతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో ఉన్నటువంటి అన్ని పాఠశాల విద్యార్థులకు వేసవికాలంలో గ్రంథాలయానికి పంపించమని మండల విద్యాశాఖ అధికారి 2 డి.చిన్నారావు కు కలిసి వినతి పత్రాన్ని అందజేస్తూ కోరారు. ప్రతిరోజు ఉదయం 8:00 గంటల నుండి 11 గంటల వరకు గ్రంథాలయంలో కథలు వినడం, పుస్తకాలు చదవడం,పుస్తక సమీక్షలు, చిత్రలేఖనం, పేపర్ ఆర్ట్ సపోర్ట్స్, ఆటలు వంటి సృజనాత్మక కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు అధికారిని రూపవతి తెలిపారు. విద్యార్థుల్లో తమ ప్రతిభను వెలికి తీసేందుకు ఈ వేసవి విజ్ఞాన శిబిరం ద్రోహదపడుతుందని, దీనిని పిల్లలు తల్లిదండ్రులు గమనించి గ్రంథాలయానికి పంపించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.

మత్స్యకార మహిళకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట మండలం గొల్లగండి పంచాయతీ రామయ్యపట్నం గ్రామానికి చెందిన వాడ జానకి అనే మత్స్యకార మహి ళకు సమీప ఇసకలపాలెం, చుట్టుప్రక్కల గ్రామస్తులు కలిసి రెండున్నర లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. జానకి భర్త వాడ ధర్మరాజు ఉపాధిలో భాగంగా చెన్నై వెళ్లి సముద్ర వేటలో ప్రమాదవశాత్తు మరణించాడు. కుటుంబ యజమాని మృతి చెందడంతో భార్య జానకి, ముగ్గురు పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవల్సి వచ్చింది. పెద్ద దిక్కును కోల్పోవడంతో వారంతా రోడ్డున పడాల్సిన పరిస్థితి రావడంతో ధర్మరాజుతో బోటులో పని చేసిన రైతులు, బోటు యజమాని, ఇసకలపాలెం గ్రామానికి చెందిన వ్యక్తులు చందాలుగా వసూలు చేసిన రెండున్నర లక్షలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నిట్ట గోపాల్, బోటు యజమానులు, ఇసకలపాలెం, రామయ్యపట్నం ప్రజలు పాల్గొన్నారు.

బంగారు పతక విజేత జగన్నాథ మాస్టారుకు సన్మానం

విశాలాంధ్ర - కంచిలి : భగవద్గీత శ్లోకాల పోటీల్లో ఇటీవల బంగారు పతకాన్ని సాధించిన మురపాల జగన్నాథం మాస్టారుకు కంచిలి మండలం సీనియర్ నేత మాదిన రామారావు పెద్దశ్రీరాంపురం గ్రామంలో ఆది వారం ఘనంగా సత్కరించారు. గొల్లపుట్టుగ గ్రామానికి చెందిన ఆధ్యాత్మికవేత్త మురపాల వల్లయ్య కుమారుడు జగన్నాథం ఇంగ్లీష్ ఉపాధ్యాయుడుగా పని చేస్తూ చిన్నప్పటి నుంచి భగవద్గీత శ్లోకాలపై మక్కువతో మొత్తం 700 శ్లోకాలను నేర్చుకుని మైసూరు దత్త పీఠం నిర్వహించిన పోటీలలో తొలి ప్రయత్నంలోనే బంగారం పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా జగన్నాథం మాస్టారు ప్రతిభ పాట వాలను మాదిన రామారావు అభినందించారు. ఇటువంటి వ్యక్తి ఉద్దానంలో ఉన్నందుకు ఎంతో గర్వకారణమని అన్నారు. ఈ సందర్భంగా శ్రీరాంపురం గ్రామ పెద్దలు, మిత్రులు, శ్రేయోభిలాషులు జగన్నాథంను అభినందించారు.

రోజు రోజుకు రోడ్డెక్కుతున్న మార్కెట్లు

విశాలాంధ్ర - జలుమూరు : మండలం చల్లవానిపేట జంక్షన్ లో రోజురోజుకు ప్రధాన రహదారు పైకి వ్యాపారాలు చేరడంతో సుధీర్ ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులు అనే ఇబ్బం దులు పడుతున్నారు. ఆంధ్ర ఒడిస్సా ప్రధాన హైవే రహదారి చల్లవానిపేట జంక్షన్ లో చికెన్ మటన్ చేపల దుకాణాలు మరియు కూరగాయలు చిరు వ్యాపారాలు రహదారి పక్కనే వ్యాపారాలు సాగించడంతో పలు ప్రాంతాల నుండి రాకపోకలు సాధించే ప్రయాణికులు అనేక అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా ఆదివారం మంగళవారం రోజులో మరింత వ్యాపారం జరగడం రహదారిపైనే కొనుగోలుదారులు వాహనాలు నిలుపుదల చేయడంతో కొన్ని సందర్భాల్లో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది. ఆ రోజు దుకాణాల అనంతరం ఆ ప్రాంతం కంపుకొడుతుందని పలువురు ఆందోళన చెందుతున్నారు. వీరి వ్యాపారం కోసం ప్రత్యేక స్థలాన్ని చూపిస్తే అక్కడ మార్కెట్ ఏర్పడితే అందరికీ బాగుంటుందని పలువురు అంటున్నారు.

చిత్తశుద్ధితో కష్టపడి పని చేస్తే విజయం తథ్యం అవుతుంది

ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : యువత లక్ష్యసాధన దిశగా చిత్తశుద్ధితో కష్టపడి పని చేస్తే ఎంతటి కష్టతరమైన పనికూడా విజయం వరిస్తుంది అని శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు.ఆదివారం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. కణితి శ్రీరాములు అధ్యక్షత వహించారు. ఈ జాబ్ మేళా కి ముఖ్య అతిదిగా శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ పాల్గొన్నారు. దాదాపు 20 ప్రైవేట్ కంపెనీలు 1022 ఉద్యోగాల భర్తీకి పాల్గొన్నాయి. ఈ సందర్భంగా గొండు శంకర్ మాట్లాడుతూ శ్రీకాకుళం నియోజక వర్గంలో స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చదువుతో పాటు ప్రతి ఒక్కరిలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్, కేంద్ర పౌర విమానయానా శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచెన్నాయుడు యువతకు ఉపాధి కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నారన్నారు. ఈరోజు ఇప్పటికి 2789 అభ్యర్థుల నమోదు కార్యక్రమం జరిగిందన్నారు. 20 ప్రైవేట్ కంపెనీలు 1022 మందికి ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందన్నారు. త్వరలోనే స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం ఏర్పాటుకు ముఖ్యమంత్రి నిన్న బుడగట్ల పాలెంలో జరిగిన సభలో హామీఇచ్చారన్నారు. యువత లక్ష్యసాధన దిశగా చిత్తశుద్ధితో కష్టపడి పని చేస్తే ఎంతటి కష్టతరమైన పనికూడా విజయవంతం అవుతుందన్నారు. ఆ దిశగా ఉద్యోగం విషయంలో కూడా యువతీ, యువకులు నిబద్ధత తో ముందుకు సాగాలన్నారు. జీవితంలో ఏదైనా సాధించాలనే కసి, తపన, లక్ష్యం ఉండాలని ఉద్యోగం చిన్నదా, పెద్దదా అనే ఆలోచన కంటే ముందు జీవితంలో స్థిరపడాలనే లక్ష్యం ఉండాలన్నారు. పనిచేసే కంపెనీకి మంచి పేరు తీసుకురావాలన్నారు. కొంత కాలం కష్టపడితే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. సమాజాన్ని తెలుసుకునేందుకు ఒక అడుగు బయటపెట్టి బాహ్య ప్రపంచాన్ని చూస్తే ఎన్నో అవకాశాలు లభిస్తాయన్నారు. నైపుణ్యాలు పెంపొందించుకుంటే మంచి అవకాశాలు లభిస్తాయని సూచించారు. జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి సాయి కుమార్ మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని, నియోజక వర్గంలో వివిధ ప్రాంతాల నుంచి నిరుద్యోగ యువతీ యువకులు హాజరయ్యారన్నారు. అందరూ కూడా ఈ జాబ్ మేళాలని సద్వినియోగ పరచుకోవాలని తెలియజేశారు. జాబ్ పొందిన వారు అవకాశాన్ని విడిచిపెట్టకుండా జాయిన్ అయి కష్టపడి పనిచయాలన్నారు. పరిశ్రమల నిర్మాణానికి కొంతమంది వ్యతిరేకిస్తున్నారన్నారు. ఇటువంటి చర్యలకు అందరం సంయుక్తంమై పరిశ్రమల ఏర్పాటుకు సహకరించాలన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో జిల్లా తెలుగుయువత అధ్యక్షులు మెండ దాసునాయుడు, టిడిపి పట్టణ అధ్యక్షులు మాధవరపు వెంకటేష్, సీనియర్ నాయకులు రమణ మాదిగ, టిడిపి బిసి సెల్ పట్టణ అధ్యక్షులు ఉంగటి రమణమూర్తి, జిల్లా ఉపాధి అధికారిణి కె. సుధ, జిల్లా పౌర సంబంధాల అధికారి కె .బాల మాన్ సింగ్, వివిధ కంపెనీల ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రిడ్లే తాబేళ్ల సంరక్షణ కేంద్రాన్ని సందర్శించిన జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంత బొమ్మాళి మండలం భావనపాడు గ్రామంలో ఉన్న ఆలీవ్ రిడ్లే తాబేళ్ల సంరక్షణ కేంద్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ అహ్మద్ ఫర్ మాన్ ఖాన్ కుటుంబ సమేతంగా ఆది వారం సందర్శించారు. 420 తాబేలు పిల్లలను సము ద్రంలోకి విడిచిపెట్టారు. ఈ కార్యక్రమంలో భావనపాడు పంచాయతీ సర్పంచ్ బుద్దా మోహన్ రెడ్డి, మూలపేట పంచాయతీ సర్పంచ్ జీరు బాబురావు, ట్రీ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ సోమేశ్వరరావు, సెక్షన్ ఆఫీసర్ నరేంద్ర, బీట్ ఆఫీసర్ జయలక్ష్మి, స్థానిక వీఆర్వో, మత్స్యకారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అశోక్‌బాబుకు సత్కారం

విశాలాంధ్ర - సోంపేట : ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్‌బాబుకు సోంపేట వాసులు ఆదివారం ఘనంగా సత్కరించారు. అశోక్‌బాబు స్వగృహానికి వెళ్లి దుశ్శాలువ కప్పి పుష్ప గుచ్ఛాలు అందించి సన్మానించారు. సోంపేట పట్ట ణంలోని మహాదేవిపేట, సూర్యవాసవీధి, పట్టుశాలి వీధి, జలంత్ర జాలారివీధులను 22ఎలో ప్రభుత్వ నిషేద భూములుగా చూపించడంతో వారంతా ఆం దోళన చెంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో ఎమ్మెల్యే అశోక్ రెవెన్యూ అధికారుల ద్వారా చేసిన కృషి ఫలితంగా సమస్య పరిష్కారం కావడంతో బాధిత ప్రజలంతా ఆనందంతో ఎమ్మెల్యేను కలిసి ఆయన కృషికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆటోను ఢీకొన్న కారు

విశాలాంధ్ర - కవిటీ : మండలంలోని జమేదారు పుట్టుగ జాతీయ రహదారి పై ఆదివారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి వున్న ఆటోని, పలాస నుండి ఇచ్ఛాపురం వైపు వస్తున్న ఒక కారు వెనుక నుండి బలంగా ఆటోను ఢీకొట్టడంతో ఆటో వెనుక భాగం పూర్తిగా ధ్వంసం అయ్యింది. ° ఆటోలో ఎవరు లేకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు.

ప్రజాస్వామ్యానికి నిర్వచనం మాజీ శాసన సభ్యురాలు చుక్క పగడాలమ్మ

విశాలాంధ్ర - జలుమూరు : ప్రజా స్వామ్యానికి నిర్వచనంగా రాజనీతికి అద్దం పట్టేలా నేటికీ ఆదర్శంగా నిలిచి పోయింది శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజక వర్గానికి చెందిన మాజీ శాసన సభ్యురాలు చుక్క పగడాలమ్మ 1972లో పాతపట్నం నియోజకవర్గం నుండి షెడ్యూల్డ్ కులాల సంబంధించిన పగడాలమ్మ ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించారు. అప్పటినుండి ఆరు సంవత్సరాలు సుదీర్ఘంగా శాసనసభ్యురాలుగా కొనసాగారు జలగం వెంగళరావు పదవీకాలంలో తన నియోజకవర్గానికి ప్రతిపాదించిన పనులన్నిటికీ సంపూర్ణ సహకారం అందించాలని ఆమె తెలిపారు. ఆ రోజుల్లో పాత పట్టణానికి విద్యుత్తుసబ్ స్టేషన్ పలాస నుండి టెక్కలి పట్నం రింగ్ రోడ్ పెద్దమడి ఆశ్రమ పాఠశాల భవన నిర్మాణాలు జూనియర్ కళాశాల వసతి గృహాలు ఏర్పాటు చేసినట్లు గిరిజన ఆశ్రమ పాఠశాల కరజాడకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సుమారు 25 గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉంటే కార్యక్రమాలు చేపట్టినట్లు ఆమె తెలిపారు ప్రస్తుతం పాతపట్నం నియోజకవర్గం మెలియాపుట్టి మండలం ముక్తాపురం గ్రామంలో జీవనం సాగిస్తున్నారు కొన్ని సంవత్సరాల క్రితం తన భర్త దాసు మరణించారని ముగ్గురు ఆడపిల్లలే వివాహం చేసినట్లు తెలిపారు. ఆయన గడిచిన కొద్దిపాటి పొలం ముగ్గురు ఆడపిల్లలకి అందజేసి తాను ప్రస్తుతం ఒక మగ బిడ్డని పెంచుకుంటున్నట్లు తెలిపారు. శాసనసభ్య రాలుగా ఆ రోజుల్లో అంత అభివృద్ధి చేసినందుకు అదే తృప్తినిచ్చిందని ఆమె అన్నారు. నాటి రాజకీయాలకు నేటి రాజకీయాలకు ఆకాశానికి భూమికి ఉన్నంత తేడా ఉందని ఆమె అభిప్రాయ వ్యక్తపరిచారు. ఆనాడు నిరాడంబర జీవితం ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి ప్రజల సమస్యల పరిష్కారం అన్నదే ప్రధాన ఎజెండాని ఆమె అన్నారు. దివంగత ప్రధానమంత్రి ఇందిరా గాంధీ తోని దివంగత రాజశేఖర్ రెడ్డి ఎంతో ఆనందంగా అమ్మా అని పిలిచేవారని ఎటువంటి ఇబ్బందులు ఉన్న నేరుగా తెలియజేయమని ఆయన కోరారని ఆయన మరణాంతరం చిన్న నష్టం వాటిల్లిందని అన్నారు. 300 రూపాయలు జీతం ఆనాడు అందజేసే వారిని ప్రస్తుతం 15 వేల రూపాయలు ప్రభుత్వం పెన్షన్ అందిస్తుందని దానితో దేవుని సాగిస్తున్నట్లు తెలిపారు.

- మారుమూలముక్తాపురంలో సామాన్యంగా కాలం గడుపుతున్న పగడాలమ్మ... ఆరు సంవత్సరాల శాసనసభ్యురాలుగా కొనసాగిన ఆమె ఒక మారుమూల ముక్తాపురం గ్రామంలో చిన్నపాటి ఇంటిలో జీవనం సాగిస్తున్నారు గత తుఫానుకు ఉన్న పెంకుటిల్లు పైకప్పు పూర్తిగా కూలిపోతే ఇలాంటి పార్లమెంట్ సభ్యులు రామ్మోహన్ నాయుడు ఇంటిని స్వయంగా పరిశీలించి న్యాయం చేయలేకపోయారని బాధ ఆవేదన వ్యక్తపరిచారు షెడ్యూల్డ్ కులాల్లో జన్మించి గౌరవ శాసన సభ్యురాలుగా కొనసాగినామే ప్రస్తుతం రేకు ఇంటిలో లో ఉంటూ తన పనులు తానే చేసుకుంటూ కాలం గడుపుతున్నారు ఇంటిలో కనీసం మౌలిక సదుపాయాలు కూడా లేని ఆమె జీవిత చరిత్ర విశేష మైనది కనీసం ల్యాండ్ లైన్ సెల్ఫోన్ లేకపోవడం ఇది గొప్ప విషయం సామాన్యుడు సైతం చదువుకున్న పిల్లల సైతం సెల్ ఫోన్ వాడుతున్న ఈ రోజుల్లో ఆమె కనీసం సమాచారం తెలియజేయాలన్న తెలుసుకోవాలన్న అగమ్య గోచరం.

నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : నేడు ప్రజా ఫిర్యా దుల నమోదు మరియు పరిష్కార వేదిక జిల్లా పరిషత్ లో నిర్వహించ బడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో ఆదివారం వెల్లడించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం.ఏపీ.జీవోవీ.ఇన్) వెబ్సైట్ లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని ఆ ప్రకట నలో పేర్కొన్నారు. అర్జీ దారుల అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని వివ రించారు. అర్జీదారులు గమనించి నేడు నిర్వ హించే ప్రజా ఫిర్యాదుల నమోదు పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పదివ తరగతి విద్యార్థులకు సత్కారం

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం జగతి గ్రామంలో పదివ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన అగ్నికుల క్షత్రియ బిడ్డలకు ఆ గ్రామానికి చెందిన కంచి కామాక్షి అగ్నికుల క్షత్రియ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ మేరకు ఆదివారం జగతి గ్రామంలోని పులకల వీధికి చెందిన పులకల మాధవరావు ఆర్థిక సహాయంతో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన పులకల కౌశిక్, పొల్లాయి కుసుమలత, పొల్లాయి. శ్రీరామ్ లకు గ్రామ పెద్దలు మెమొంటోని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో చేస్తున్న మార్పులతో ఉపాధ్యాయులకు ఇక్కట్లు

ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు ఎస్.వి.రమణమూర్తి, జి.రమణ

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ప్రభుత్వం పాఠశాలల్లో ఒక్కసారిగా చేస్తున్న మార్పులు కారణంగా ఎక్కువమంది టీచర్లు రీఅపోర్షన్ కు గురిఅవుతున్నారని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు ఎస్.వి.రమణమూర్తి,జి. రమణలు అన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదాహరణకు మూడు, నాలుగు ఐదు తరగతిల్ని మోడల్ ప్రాథమిక పాఠశాల కోసం వేరే పాఠశాలకు తరలించడం వలన, ప్రాథమికోన్నత పాఠశాలలలో ఆరు, ఏడు ఎనిమిది తరగతులను తొలగించి ప్రైమరీగా డీగ్రేడ్ చేయడం కారణంగా అలాగే ఉన్నత పాఠశాలలో ఇదివరకే ఉన్న మూడు నాలుగు ఐదు తరగతులను వెనకకు తెప్పించడం వలన ఎక్కువ మంది టీచర్లు మిగులుగా ఏర్పడే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. వీరంతా బదిలీల్లో సుదూర ప్రాంతాలకు వెళ్ళనున్నారు. ప్రతీ శుక్రవారం సమావేశాలు జరుగుతున్నా ఇంతవరకూ వీరికి బదిలీల్లో ప్రాధాన్యత ఉండేలా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. ఈ రకంగా రీఅపోర్షన్ కు గురయ్యే ఉపాధ్యాయులకు ప్రస్తుత స్టేషన్ పాయింట్లు తో పాటుగా పాత స్టేషన్ పాయింట్లు కూడా వచ్చేలా చేసి బదిలీల్లో కొంతవరకూ వీరికి న్యాయం చేయాలని ప్రకటన లో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే అడ్డుకుంటాం : ఏబీవీపీ

విశాలాంధ్ర - టెక్కలి : వేసవి సెలవుల్లో ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు తరగతులు నిర్వహిస్తే అడ్డుకుంటామని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిగిలిపల్లి మదన్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం టెక్కలిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వేసవి సెలవులు పూర్తికాకుండానే ప్రైవేట్ పాఠశాలలో తరగతులు నిర్వహిస్తే ఖచ్చితంగా అడ్డుకుంటామన్నారు. ఇలాంటి ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పర్తి యాత్రను విజయవంతం చేయండి : జిల్లా అధ్యక్షులు రామచంద్రరావు

విశాలాంధ్ర - హిరమండలం : మండలకేంద్రమైన హిర మండలం మేజర్ పంచాయతీ లోని దేవర శెట్టి వీధిలో శ్రీ సత్య సాయి బాబా నూతన మందిర నిర్మాణ పనులను ఆదివారం శ్రీ సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు సూర రామచంద్రరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శత జయంతి వేడుకలలో భాగంగా, రాష్ట్ర అధ్యక్షులు రఘుపాత్రుని లక్ష్మణరావు ఆధ్వర్యంలో దసరా నాటికి నూతన మందిర నిర్మాణము పూర్తి అయ్యేటట్టుగా ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని అందుకు ప్రజల సహాయ సహకారాలు ఎంతైనా అవసరమని ముమ్మందు ఈ మందిరం దివ్య క్షేత్రంగా అయ్యేటట్టుగా, ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, బాబా వారి శతజయంతి వేడుకల్లో భాగంగా కొత్తూరు శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో 100 మంది నిరుపేదలకు అమృత కలశముల పంపిణీ చేశారు. స్థానిక కొలనులో బాబా వారి తెప్పోత్సవం ఘనంగా నిర్వహించారు. 22వపర్తి యాత్రను విజయవంతం చేయండి... మే నెల 4,5,6 తేదీలలో పుట్టపర్తిలో నిర్వహించిన 22వ పర్తి యాత్ర విజయవంతం చేయాలని, సుమారు 4500 మంది భక్తులతో, వివిధ కళాం శాలతో కార్యక్రమాలతో నిర్వహించనున్నామని, పర్తి యాత్ర కు అందరూ పాల్గొని భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి ఆశీస్సులు పొందాలని జిల్లా అధ్యక్షులు కోరారు. ఈ కార్యక్రమంలో హిరమండలం సత్యసాయి సేవా సంఘం అధ్యక్షులు అందవరపు అబ్బాయి, సెక్రెటరీ ఏ వెంకట బుచ్చబ్బాయి, జిల్లా బాల వికాస్ రిసోర్స్ పర్సన్ లాడి చంద్రశేఖర్ జోనల్ కన్వీనర్ చంటి మాస్టారు, సాంకేతిక నిపుణులు ఎస్ సాయిబాబా, మందిర కన్వీనర్ ఊన్న వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

డా. కుమార్ నాయక్‌కు సన్మానం

విశాలాంధ్ర-పలాస: సిక్కోలు జానపద సాహిత్య కళావేదిక ముఖ్య సలహాదారులు కుమార్ నాయక్ కు కందుకూరి విశిష్ట పురస్కారం 2025 లభించిన సందర్భంగా సిక్కోలు జానపద సాహిత్య కళావేదిక ఆద్వర్యంలో ఆదివారం కాశీబుగ్గ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిక్కోలు జానపద సాహిత్య కళావేదిక అద్యక్షులు రాపాక ధనరాజు మాట్లాడుతూ డాక్టర్ కుమార్ నాయక్ జనపద కళా రంగం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, నటుడిగా ఎన్నో ఉదాత్తమైన పాత్రలలో నటించి మెప్పు పొందారని అన్నారు. ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దున్న రామారావు మాష్టారు ప్రచార కార్యదర్శి కుత్తుం వినోద్, పుక్కళ్ల రాజేంద్ర, తెప్పల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు వేతనాలు చెల్లింపులో జాప్యం..

పలుచోట్ల ఉపాధి కూలీలు హాజరైనట్లు తప్పుడు హాజరు పట్టిక..

అర్హులైన ఉపాధి కూలీలకు పనులు కల్పించకుండా వేధింపులు..

దర్జాగా ఉపాధి నిధులు స్వాహా..

వారానికి ఒక్కొక్క పనులకు హాజరైన కూలి నుంచి వంద రూపాయలు వసూలు..

ఎవరికైనా ఉపాధి కూలీగా జాబ్ కార్డ్ కావాలంటే 500 రూపాయలు ఉపాధి కార్యాలయానికి చెల్లించాల్సిందే..!



విశాలాంధ్ర-పలాస/మందస: పలాస నియోజకవర్గం మందస, పలాస, వజ్రపుకొత్తూరు మండలాల్లో ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనుల్లో అవకతవకలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అర్హులైన కూలీలకు ఉపాధి కల్పించడంలో వైఫల్యం కనిపిస్తుంది. ప్రస్తుతం జరుగుతున్న ఉపాధి పనుల్లో అక్కడక్కడ అవకతవకలు అక్రమాలు జరుగుతున్నట్టు బయట జోరుగా ప్రచారం జరుగుతోంది.ఉపాధి వేతన దారులకు వంద రోజులు పనులు కల్పించడంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నియోజకవర్గంలోని ఈ మూడు మండలాలు పరిధిలో సుమారు 15 మంది వరకు ఉపాధి పథకం ఫీల్డ్ అసిస్టెంట్ లను పలు ఆరోపణలతో సస్పెండ్ చేశారు.వీరిని సస్పెండ్ చేసి మూడు నెలలు అవుతున్నప్పటికీ పోస్టింగులు ఇంత వరకు అధికారులు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. సంబంధిత శాఖ అధికారులు ఎందుకు ఇలా వీరి విషయంలో పోస్టింగ్ లు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారో అంతు పట్టడం లేదు. సస్పెండ్ లకు గురైన ఈ ఫీల్డ్ అసిస్టెంట్లు స్థానంలో కొత్త వారిని కూడా ఇంత వరకు నియమించకుండా తాత్సారం చేస్తున్నారు. సస్పెండ్ లకు గురైన ఫీల్డ్ అసిస్టెంట్ల పంచాయతీల్లో, పక్క పంచాయతీలకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లను ఇన్చార్జిలుగా అధికారులు నియమించారు. కానీ ఇన్చార్జి ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీలకు రాకుండా దళారులకు కూలీలకు పనులు వద్ద హాజరు వెయ్యమని మధ్య దళారులకు హాజరు పట్టికలను అప్పగించారు. దీంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. పనులకు హాజరు కాకపోయినా వేతనదారుల పేర్లను హాజరైనట్లు నమోదు చేస్తున్నారని అర్హులైన వేతన దారుల పేర్లు హాజరు పట్టికలో కనిపించడం లేదని దీనివల్ల ఉపాధి పనులకు వెళ్లలేకపోతున్నామని పలువురు వేతనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనులు జరుగుతున్న చోట సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షణ లేదు. ఈ పనులను తనిఖీలు చేయాల్సిన అధికారుల జాడ కూడా కనిపించని పరిస్థితి నెలకొంది. దీంతో ఉపాధి హామీ పథకం నిధులు భారీ స్థాయిలో స్వాహా జరిగే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఇప్పటి వరకు ఉపాధి హామీ పనులలో భాగస్వామ్యమైన ఉపాధి కూలీలకు ప్రభుత్వం కూలి డబ్బులు చెల్లించక పోవడంతో ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ కుటుంబ జీవనోపాధికి కష్టతరంగా మారిందని వాపోతున్నారు. కాగా ఇతర రాష్ట్రాల్లో నివాసం ఉంటున్న వలస కూలీల పేర్లు కూడా ఉపాధి పనులకు హాజరైనట్లు తప్పుడు హాజరు వేస్తూ రికార్డు చేస్తున్నారు పనులకు హాజరుకాని కూలీల బ్యాంకు ఖాతాలకు కూలి డబ్బులను ప్రభుత్వం ద్వారా జమ చేయించి ఈ డబ్బులను పర్సంటేజ్ రూపంలో ఉపాధి పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి పథకం కార్యాలయం ఉద్యోగులు సర్దు కుంటున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇటువంటి ఆనవాయితీ నియోజకవర్గంలో సంవత్సరాలు తరబడి జరుగుతోంది. పలు ఆరోపణలతో సస్పెండ్ కు గురైన ఫీల్డ్ అసిస్టెంట్ల పంచాయతీల్లో ఉపాధి పనులు ఆలస్యంగా సంబంధిత అధికారులు ప్రారంభించారు. దీంతో ఉపాధి కూలీలకు ప్రభుత్వ నిబంధన ప్రకారం 100 రోజులు పనులు దొరికే పరిస్థితి కూడా లేకుండా పోయింది. తక్షణమే ఉన్నతాధికారులు సమగ్రమైన దర్యాప్తు జరిపి తగు చర్యలు చేపట్టాలని పలువురు ఉపాధి కూలీలు కోరుతున్నారు.

పవర్ బోర్ నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-పలాస: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 26వ వార్డు గొల్లవీధిలో నీటి ఎద్దడి ఎక్కువగా ఉండడంతో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదేశాల మేరకు ఆదివారం వార్డు కౌన్సిలర్ తంగుడు ఆషారాణి పవర్ బోరు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాగునీటి కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో మంచినీటి ఎద్దడిని నివారించాలని ఎమ్మెల్యే శిరీష దృష్టికి తీసుకెళ్ళమని ఆమె వెంటనే స్పందించి పవర్ బోర్ ఏర్పాటుకు కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీ నడిపేన రామారావు, కౌన్సిలర్ ప్రతినిధి తంగుడు హరీ శంకర్, మల్లా ప్రకాశరావు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ఉగ్ర దాడికి నిరసనగా కళింగ కోమట్లు సంఘం ర్యాలీ

విశాలాంధ్ర - సంతబొమ్మాళి/ కోటబొమ్మాళి: జమ్మూ కాశ్మీర్ ప్రాంతంలో పహల్ గాం గ్రామంలో భారతదేశానికి చెందిన పర్యాటకులను పాకిస్తాన్ ఉగ్రవాదులు విచక్షణారహితంగా హతమార్చి నందుకు గాను ఆదివారం రాత్రి కోటబొమ్మాళి కళింగ కోమట్లు సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు బోయిన గోవిందరాజులు మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడులను తీవ్రంగా ఖండించారు. ప్రశాంతంగా ఉన్న భారతదేశంలో మతవిద్వేషాలు రేపుతూ హిందువుల మధ్య చిచ్చు పెడుతున్నారని అన్నారు. మృతుల ఆత్మకు శాంతి కలగాలని కోరారు. మృతుల కుటుంబాలకు ప్రఘాడ సంతాపాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు, ప్రతినిధులు ప్రజలు ఉన్నారు.

కాశీగుండం అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం

మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 10వ వార్డు పరిధి కోవెల వీధి సమీపంలో ఘనమైన చరిత్ర గల కాశీగుండం అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. ఆదివారం మున్సిపల్ సిబ్బందితో కలిసి శ్రీ కాశీవిశ్వేశ్వర ఆలయం, కాశీ "బుగ్గ" కోనేరు, ఫ్లాట్ ఫార్మ్ లతో పాటు పరిసర ప్రాంతంలో పారిశుద్ధ్య స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో పుణ్యస్థలమైన కాశీగుండంలో కార్తీక మాసం,శివరాత్రి సందర్భాల్లో మహిళలు పూజలు చేస్తారని స్థానికులు తెలపడంతో ఈ ప్రాంతం పరిశీలించి, అభివృద్ధి ప్రణాళికలను వేసేందుకు పర్యటించానని తెలిపారు. కాశీగుండం చరిత్రను ఆరా తీస్తూ అభివృద్ధి విషయమై పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష దృష్టికి తీసుకువెళ్లి ఆమె సహకారంతో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పశువులను ప్రాంతంలో కట్టవద్దని దారులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

విలేఖరికి ఘనసత్కారం

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని బెజ్జిపుట్టుగ శ్రీ చక్ర పెరుమాళ్ళ స్వామివారి ఆలయ ప్రాంగణంలో ప్రముఖ దినపత్రిక విలేఖరి పూడి సత్యనారాయణకు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సామాజిక చైతన్యం కలిగించే కథనాలు అందించే విలేకరికి గుర్తింపు ఉంటుందని అలాంటి కథనాలు అందజేసిన పూడి సత్యనారాయణకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉగాది పురస్కారం అందుకోవటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చక్రపెరమళ్ళ స్వామి వారి ఆలయ ధర్మకర్త పి కృష్ణారావు, పి రాంబాబు, గ్రామస్తులు జి రామ్మూర్తి, బి నరసింహమూర్తి, బి జగన్నాథం, పి ప్రసాద్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎంజెపి ఫిఫ్త్ క్లాస్ సెట్ పరీక్షలు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి: మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే బాలుర పాఠశాలలో ఆదివారం ఫిఫ్త్ క్లాస్ సెట్ ప్రవేశ పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. ఆన్లైన్లో 59 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 54 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షలకు హాజరయ్యారని ప్రిన్సిపల్ ఎం కృష్ణ తెలిపారు.. ఐదుగురు విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదని అన్నారు డిపార్ట్మెంటల్ ఆఫీసర్గా డి సునీత వ్యవహరించారని తెలిపారు. అలాగే వైద్య సదుపాయం వైద్య శాఖకు చెందిన గణేష్ సరోజిని లను నియమించినట్లు తెలిపారు. పరీక్షలు నిర్వహణ ముందు డిపార్ట్మెంటల్ అధికారితో పాటు, ఇన్విజిలేటర్లకు తగిన సూచనలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

ఉగ్రదాడికి బలైన పర్యాటకులకు నివాళి

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఈ మతోన్మాద శక్తుల అరాచకాలు నుండి అమా యక ప్రజల ప్రాణాల్ని రక్షించాలి అని కోరుతూ కొవ్వొత్తుల నిరసన నివాళులు అర్పించారు. ఆది వారం శ్రీనివాసాచార్యులపేట గ్రామ పురవీధుల్లో పహల్గామ్ లో వీర మరణం పొందిన 28 మంది సైనికులకు, పర్యాటకుల ఆత్మకు శాంతి చేకూరా లని కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ దుశ్చర్యను ప్రతీ భారతీయుడు గుర్తించి ఇలాంటి మతోన్మాదాన్ని దూరం పెట్టాలని నినాదాలు చే శారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతి రావు గ్రామ యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మత్స్యకార భరోసా ఆపేయడం భావ్యమా...

విశాలాంధ్ర-కవిటి: ప్రభుత్వం వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు అందించే ప్రభుత్వ సహాయాన్ని మత్స్యకార భరోసాను మాకు ఎందుకు చెల్లించలేదు అర్థం కావడం లేదని పలువురు మత్స్యకారులు శ్రీకాకుళం జడ్పీ ఛైర్పర్సన్ పిరియ విజయ, ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్ లను కపాసుకుద్దిలో మత్స్యకారులు కలిసి తమ ఆవేదనను వెలగెక్కారు. ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంలో శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు అర్హులందరికీ ఈ పథకాన్ని అందిస్తున్నామని చెప్పి మా గ్రామంలోనే 59 మందికి పథకం అందించకుండా ఇబ్బందులకు గురి చేశారని వారి దృష్టికి తెలిపారు. ఈ పథకం తమకు ఎందుకు మంజూరు కాలేదు సంబంధితశాఖ అధికార్లకు అడిగిన వారి నుంచి స్పందన లేదనీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మా సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారాన్ని కృషి చేయాలని బాధితులు కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కే దమయంతి, వైసిపి నేతలు కాయ భీమసేన్,పులకల శ్రీరాములు, ఎన్ని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో చాటి చెప్పిన జ్యోషిత

జిల్లా విద్యాశాఖాధికారి డా. తిరుమల చైతన్య

విశాలాంధ్ర-మందస: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదలైన ఎస్ ఎస్ సి ఫలితాలలో 600 మార్కులకు 597 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు పొందిన కంచరాన జ్యోషితను జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ ఎస్.తిరుమల చైతన్య అభినందించారు. ఆదివారం మండలం హరిపురంలో గల జ్యోషిత గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోషిత పదవ తరగతిలో 597 మార్కులు సాధించి శ్రీకాకుళం జిల్లా ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో చాటి చెప్పిందని తెలిపారు. తల్లిదండ్రులు లేపాక్షి,మాధవరావు లు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫ్లస్ ,హరిపురంలో చదివించడం వల్ల ప్రజల్లో ప్రభుత్వ విద్యపై నమ్మకాన్ని పెంచే విధంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా జ్యోషితకు పదివేల రూపాయలు నగదు బహుమతిని వ్యక్తిగతంగా డీఈవో అందజేశారు. పై చదువులు చదవటానికి పూర్తి సహకారాన్ని అందజేస్తామని తల్లిదండ్రులకు భరోసానిచ్చారు. పదవ తరగతి ఫలితాలతో పాటు హై స్కూల్ ఫ్లస్ ఇంటర్మీడియట్ విద్యార్థులలో పి కరిష్మా 955 జిల్లాలో రెండవ స్థానం సాధించడానికి కారణమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫ్లస్ , హరిపురం ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా అభినందిస్తూ అన్ని సౌకర్యాలతో, పూర్తి స్థాయి ఉపాధ్యాయులున్న ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు.మండల విద్యాశాఖ అధికారి ఎం లక్ష్మణరావు మాట్లాడుతూ వరుసగా రెండు సంవత్సరాల నుండి మందస మండలానికి పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు రావడం మందస మండల ఉపాధ్యాయుల కృషికి నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం చక్రధరరావు, ఎల్ సాంబమూర్తి, జి కోదండరావు,కే రమేష్, జి రమేష్ , బి కృష్ణారావు,సంతోష్ కుమార్ పండ, ఎస్ రేణుక, ఎస్ స్వప్న, డీ ఈశ్వరరావు, కే జయరాం, పి కొండలరావు,జె సోమేశ్వరరావు, టి సోమేశ్వర రావు, టి తిరుపతిరావు, ఎం శ్రీనివాసరావు, కె సుందర రావు, పి ధనుంజయ రావు ,ఎన్ సురేష్ కుమార్, కే శాంతి కుమారి,ఎస్ సోమనాథ్, ఆర్.సోమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారికి కష్టమొచ్చింది...

సహాయం కోసం ఎదురుచూపులు..!



విశాలాంధ్ర-పలాస: మండలం రెంటికోట గ్రామానికి చెందిన సురేష్ మంత్రా, యోగేశ్వరి మంత్రా దంపతులకు ఏకైక కుమారుడు ఐదేళ్ల హేమంత్ మంత్రా. కాశీబుగ్గలో నివాసముంటున్న తాతయ్య నాగేశ్వర మంత్రా ఇంటి వద్ద ఉంటూ హేమంత్ మంత్రా భాష్యం స్కూల్లో ఎల్.కె.జి చదువుతున్నాడు. ఎంతో చురుకుగా ఉన్న చిన్నారి హేమంత్ కు కుడి చెవి క్రింది భాగంలో కణితి ఏర్పడడంతో పలాస కాశీబుగ్గలో గల అనేక ఆసుపత్రులతో పాటు శ్రీకాకుళం,విశాఖ, హైదరాబాద్ ఆసుపత్రులకు తిరిగినా నయం కాలేదు. కణితి వాపు రోజురోజుకు పెద్దదై వస్తుంది. దీనిని తొలగించేందుకు తల్లిదండ్రుల వద్ద డబ్బులు లేకపోవడంతో దాతల కోసం ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే అప్పులు చేసి తమిళనాడు రాష్ట్రం వెల్లూరు ఆసుపత్రికు తీసుకువెళ్ళి పరీక్షలు చేయించి చికిత్స అందిస్తున్నారు. ఈ కణితిని ఆపరేషన్ ద్వారా తొలగించేందుకు లక్షలాది రూపాయలు ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలపడంతో నిరుపేదలైన తాతయ్య నాగేశ్వర మంత్రాతో పాటు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి తమ చిన్నారిని ఆదుకోవాలని ఈ నెంబర్ కు 7416869890 సంప్రదించాలని కోరుతున్నారు.

సమాజాన్ని మేల్కొలిపేది జర్నలిస్టులే: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ప్రజలను అన్ని రంగాల్లో చైతన్యం చేస్తూ సమాజాన్ని మేల్కొలిపేది జర్నలిస్టులేనని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని అంబేద్కర్ జంక్షన్ దరి రెవెన్యూ అతిథి గృహంలో ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ జిల్లా మహాసభలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులంతా ఐక్యమత్యంగా ఉంటూ వారి హక్కులను సాధించుకోవాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చేరవేయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనదన్నారు. సమాజంలో న్యాయవ్యవస్థ, రాజకీయాలు, ప్రజలు, జర్నలిజం నాలుగు స్తంభాలని, జర్నలిజం అంటే ప్రజల్లోనూ, అధికారుల్లోనూ ఎంతో గౌరవం ఉందని తెలిపారు. ఈ వృత్తికి మరింత గౌరవం తెచ్చేలా జర్నలిస్టులు నడుచుకోవాలని చెప్పారు. జర్నలిజం గౌరవంగా, పవిత్రంగా భావించబడే ఒక రంగం అని తెలిపారు. ఇది సమాజానికి సమాచారాన్ని అందించే ఒక బాధ్యతాయుతమైన ప్రక్రియ అని, జర్నలిజం సమాజంలో ఒక ముఖ్యమైన పాత్రను పోషిస్తుందని, ప్రజాస్వామ్యానికి జర్నలిజం అవసరం అని అన్నారు. జర్నలిజం సమాజానికి సమాచారం అందించడం ద్వారా ప్రజలను అవగాహన కలిగించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. ఇది రాజకీయాలను పర్యవేక్షిస్తుందని, ప్రజలకు సమాచారం అందించడం ద్వారా అవినీతిని నిరోధిస్తుందని, జర్నలిజం ఒక ముఖ్యమైన బాధ్యతాయుతమైన ప్రక్రియ అని, దీనిని గౌరవించవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు, మెండ దాసు నాయుడు, ప్రముఖ వ్యాపారవేత్త డాక్టర్ సూర శ్రీనివాసరావు, డోల అప్పన్న, నాగభూషణ్, ప్రవీణ్, మాధవ, శ్రీను, రాము, రాజేశ్వరరావు, హేమ సుందర్, మీడియా ప్రతినిధులు కూటమి పార్టీల నాయకులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు పనులు చేపట్టండి...!

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆమదాలవలస మండలం చెవ్వాకులపేట సమీ పంలో నైరా ఛానల్ పై ఉన్న కల్వర్టుకు మరమ్మ త్తులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు. పురుషోత్తపురం - ఆమదాలవలస ఆర్ అండ్ బి రహదారి ఈ కల్వర్టుపై ఉన్నందున, ఈ కల్వర్టు పూర్తిగా శిధిలావస్థకు చేరుకుంది. పునాది బీటల వారి, పెచ్చులు ఊడి పడడంతో ఎప్పుడు కూలనుందో తెలియని పరిస్థితి నెలకొందని పలు వురు చెబుతున్నారు. ఇటు ఆమదాలవలస అటు సరుబుజ్జిలి మండలాల గ్రామాలను కలిపే ప్రధాన రహదారి. దీనిపై ఇటీవల భారీ వాహనాలు రాకపోకలు సాగించడంతో శిథిలావస్థకు చేరు కుంది. విపత్తుల సమయంలో వంశధార నది నీరు మట్టం ఏ మాత్రం పెరిగిన ఈ ప్రాంతమంతా ముం పునకు గురవుతుంది. ప్రతి ఏటా వరద తాకిడికి గురవడమే కాకుండా భారీ వాహనాలతో శిధిలావస్థకు చేరుకుంది. ఈ రహదారి పనులు గత ప్రభుత్వంలో నిర్వహించినప్పటికీ తూతూ మం త్రంగానే పనులు జరిగాయి. పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ ఆర్ అండ్ బి అధికారులు మాత్రం అప్పటి గుత్తేదారుకు వంత పలికారు. అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం ఆధ్వ ర్యంలో అధికారుల ఖచ్చితత్వం లేకుంటే ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్వర్టుకు మరమ్మత్తులు చేప ట్టాలని ఈ ప్రాంత ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

నేటి నుంచి వేసవి విజ్ఞాన శిబిరం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి: సంతబొమ్మాళి శాఖ గ్రంథాలయంలో ఏప్రిల్ 28 నుంచి నుంచి వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించబడుతుందని గ్రంథాలయ అధికారి కే.రామకృష్ణ ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు వివిధ రకమైన తరగతులను, పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి: సంతబొమ్మాళి పంచాయతీ కట్ట వీధిలో ఆదివారం పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. డ్రైనేజీల్లో చెత్త పేరుకుపోవడంతో ప్రజలు వాడుకునే నీరు కాలువుల్లోనే ఉండిపోవడంతో దుర్గంధభరితంగా మారింది. దీంతో స్థానిక ప్రజలు పంచాయతీ సర్పంచ్ కళింగపట్నం లక్ష్మీ అప్పారావుకు తెలియజేశారు. స్పందించిన సర్పంచ్ పంచాయతీ కార్మికులతో డ్రైనేజీల్లో ఉన్న పూడికను తీయించి బ్లీచింగ్ పౌడర్ స్ప్రే చేయించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు, సంతబొమ్మాళి పంచాయతీ కార్యదర్శి దుంపల శ్రీనివాసరావు, వార్డు సభ్యులు ఉన్నారు.

జాతీయస్థాయి పర్యవేక్షణ బృందం పరిశీలన

విశాలాంధ్ర-పలాస: మందస మండలంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనులను జాతీయ స్థాయి పర్యవేక్షణ బృందం ఆదివారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మందసలో నిర్మించిన 3 సిసి రోడ్లు, 3 చెరువు పనులు, సాబకోట గ్రామంలోని 1 బీటీ రోడ్డు, చీపి గ్రామంలోని రెండు బీటీ రోడ్లు, జిల్లుండా గ్రామంలోని 2 సిసి రోడ్లు 1 బీటీ రోడ్డు, బేతాళపురంలోని ఒక 1 రోడ్డు తోపాటు చెరువు పనులలో జరిగిన నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కిరణ్ పాడి, టెక్నికల్ ఆఫీసర్ అజయ్ ప్రతాప్ సింగ్, డ్వామా పిడి బి.సుధాకర్, ఎంపీడీవో రమేష్ నాయుడు, ఏపీవో హరికృష్ణ, ఐ.టి.డి.ఎ ఏఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి

విశాలాంధ్ర- వజ్రపుకొత్తూరు: జనసేన పార్టీ అభివృద్ధికి జనసైనికులు కృషి చేయాలని జనసేన పార్టీ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు, నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దుర్గారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ పాండాలు అన్నారు. ఆదివారం మండలం హుకుంపేట గ్రామంలో గ్రామ జనసేన అధ్యక్షులు మూగి వేణు ఆధ్వర్యంలో జరిగిన జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని, ఆయన బాటలోనే కార్యకర్తలు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మేడిశెట్టి నరసింహామూర్తి, సవర శివ, తెలుకుల సందీప్, కొమర ఈశ్వరరావు, పుక్కాల ఉమాశంకర్, లండ తిరుపతి రావు, గీతా గణపతి, వీరమహిళలు, జన సైనికులు పాల్గొన్నారు.